
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట




సోమవారం 12 ఫిబ్రవరి 2024


## అధికారంలోకి రాగానే హామీలను...
# మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కు తులం బంగారంపై బడ్జెట్ లో కేటాయించని ప్రభుత్వం.
- బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో 13 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 12వేలకోట్లు ఇచ్చాం.
- రెండు నెలల నుండి వృద్దులకు ఆసరా పెన్షన్ అందలేదు.
- వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అందించడం లేదు..

మాజీ మంత్రి, హరీశ్ రావు







సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాట మార్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చెక్కులను అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దింటి ఆడపిల్లకు అండగా ఉండేందుకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని మాజీ సీఎం కేసిఆర్ ప్రారంభించారని తెలిపారు.

# మైనార్టీలకు...
# మొండిచెయ్యి

## చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

- అల్లా దయతో ఉమ్రా యాత్ర ముంగించుకొని సంతోషంగా రావాలి.
- హైదరబాద్ తర్వాత సిద్దిపేటలో హజ్ హౌజ్ నిర్మాణం

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు





వివరాలు 5లో


# అభివృద్ధే...
# మా ధ్యేయం..!

## అందరికీ సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయం

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; అందరికీ సంక్షేమం, అభివృద్ధి, విద్య ,వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ అన్నారు. ఆదివారం ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. మునిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను, బాలికల హాస్టల్ ను సందర్శించి పరిశీలించారు. మోడల్ స్కూల్ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. మోడల్ స్కూల్లో అందుతున్న సౌకర్యాలను మంత్రి ఆరా తీశారు. మోడల్ స్కూల్ లో తరగతి గదులను, బాలికల హాస్టల్ లో గదులను, కిచెన్, వసతి సౌకర్యాలను మంత్రి పరిశీలించారు.


వివరాలు 2లో


## కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి

: రాష్ట్ర కార్యదర్శి సింహాచలం





వివరాలు 4లో

సూర్య

సోమవారం 12 ఫిబ్రవరి 2024

# అభివృద్ధే... మా ధ్యేయం..!







మొదటిపేజీ తరువాయి...

అనంతరం రూ. 64.50 లక్షలతో మోడల్ స్కూల్ భవన మరమ్మత్తులు, రూ.60 లక్షల తో చేపట్టనున్న బాలికల హాస్టల్ భవన మిగులు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య, ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ముఖ్యంగా బాలికల చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, పిల్లల చదువు , ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలన్నారు. మునిపల్లి మోడల్ స్కూల్ ను గతంలో తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించడం జరిగిందన్నారు. మోడల్ స్కూల్ ను మరింత



అభివృద్ధి చేయడానికి, బాలికల హాస్టల్ లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు 85 లక్షల రూపాయల అదనపు నిధులను ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. సంబంధిత అంచనా ప్రతిపాదనలను పంపి వెంటనే మంజూరు తీసుకొని, పనులు ప్రారంభించాలని టి ఎస్ ఇ డబ్ల్యు ఐ డి సి ఈ ఈ కి ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తిచేసి, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. అనంతరం మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికసందర్శించారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో పాత భవనాన్ని పూర్తిగా తొలగించి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి కావలసిన అంచనా ప్రతిపాదనలు ఇవ్వాలని, రూ.4.50 కోట్లు నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు.అనంతరం మునిపల్లి మండలం బుదేరా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల నుండి మెయిన్ రోడ్డు వరకు, ఎన్ హెచ్ - 9 నుండి ఆర్ అండ్ బి గెస్ట్ వరకు రూ.60 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెసిడెన్షియల్ కళాశాలకు కేటాయించిన స్థలాన్ని పూర్తి సర్వే చేయించి, బౌండరీలు ఫిక్స్ చేయాలని, రిపేర్లు అదనపు గదుల నిర్మాణం, కాంపౌండ్ వాల్ , గేటుకు ఏర్పాటుకు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు.పిమ్మట కంకోల్ గ్రామంలో రూ.2.50 కోట్ల నిధులతో కొత్తగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిహెచ్సి ఏర్పాటుతో ఈ ప్రాంత 16 గ్రామాల ప్రజలకు సేవలందుతాయన్నారు. వచ్చే దసరాలోగా పీహెచ్ నిర్మాణ పనులు పూర్తి చేసి, డాక్టర్లు నర్సులు, స్టాఫ్ ను ఏర్పాటు చేసుకుందామన్నారు.ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలుకు కట్టుబడి ఉందన్నారు.పెద్ద చెల్మెడ లో రూ.4.35 కోట్లతో నిర్మించనున్న జడ్పీహెచ్ఎస్ కొత్త భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పిల్లలకు ప్రమానికమైన విద్యానందించాలని, అందుకు పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల కల్పన అభివృద్ధి చేయాలన్నా సంకల్పంతో ఆయా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నూతన పాఠశాల భవనంలో అంగన్ వాడీ భవనాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.తాటిపల్లి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో రూ.37 లక్షలతో చేపట్టనున్న రూఫ్,బాత్రమ్స్ పైప్ లైన్,సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాలలో డిఇఓ వెంకటేశ్వర్లు,టి ఎస్ ఇ డబ్ల్యు ఐ డి సి ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, మునిపల్లి ఎంపీపీ, జడ్పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దేవాలయంలో పూజలు.



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మాఘ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరిపించారు. అనంతరం వీరభద్ర స్వామికి మహా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అమావాస్య పురస్కరించుకొని సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## బిర్యానీ పాయింట్ ప్రారంభించిన మాజీ సిడిసి చైర్మన్ విజేందర్రెడ్డి.



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో బుర్రిటోస్ - బిర్యానీస్ రెస్టారెంట్ ను నిర్వాహకులు మౌనికతో కలిసి ప్రారంభించిన బిఆరెస్ నాయకులు మాజీసీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి. రెస్టారెంట్ నిర్వాహకులు మౌనిక మాట్లాడుతూ తమ వద్ద అర్గానిక్ తో తయారు చేసిన మెక్సికన్ ఫుడ్ తో పాటు అన్ని రకాల ఇండియన్ ఫుడ్ తెలంగాణ ఫుడ్ లభిస్తుందన్నారు... ప్రారంభోత్సవంలో లక్ష్మి ఋషి మీనాగౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# అధికారంలోకి రాగానే హామీలను... మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి...

పదేళ్ల ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని 13 లక్షల పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్లకు రూ. 12 వేల కోట్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. గెలిపిస్తే కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. వృద్ధులకు ఆసరా కింద రూ 4 వేలు పెన్షన్ అందిస్తామని అబద్ధాలు చెప్పారని తెలిపారు. 4వేలు కాదు కదా కనీసం గత రెండు నెలలు జనవరి, ఫిబ్రవరికి సంభందించి రూ.



2వేల పెన్షన్ ను ఇంతవరకు చెల్లించలేదని చెప్పారు. వ్యవసాయం సంబంధించి 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పి, కనీసం 16 గంటలు కూడా విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని మండిపడ్డారు. విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనర్సు, రవీందర్ రెడ్డి, పాల సాయిరాం, జాప శ్రీకాంత్ రెడ్డి, కొల రమేష్ గౌడ్, కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు మొయిజ్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నమస్కారాల పోటీల్లో రికార్డు బ్రేక్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీలో రికార్డు బ్రేక్ అయింది .తెలంగాణలోని పలు జిల్లాలనుంచి 300 మంది యోగ సాధకులు పోటీలో పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నా 2 గంటల వరకు జరిగిన ఈ పోటీలో విజేతలు వెయ్యికి పైగా సూర్య నమస్కారాలను చేసి రికార్డు సృష్టించారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను, మెడల్స్ ను ప్రధానం చేశారు. పురుషుల విభాగంలో వినయ్ కుమార్ ,సిద్దిపేట (1001) నాగేశ్వర్ రావు , సూర్యాపేట(1000) ఉప్పలయ్య, సూర్యాపేట (900) భార్గవ్, హైదరాబాద్ (865) ప్రసాద్ (814) గౌరవ్ నాయుడు, హైద్రాబాద్ (812) వేణు, సిద్దిపేట(762)రవి(732) అజయ్ కుమార్ (700)సురేష్, సిద్దిపేట (696) మహిళల విభాగంలో హాసిని, సిద్దిపేట(661)హరిని, సిద్దిపేట(659)రేణుక, సిద్దిపేట(639) కీర్తి, సిద్దిపేట(568)హిమని రెడ్డి, రంగా రెడ్డి,శ్రీ వాణీ, నిర్మల్, శ్రీ ప్రసన్న, సిద్దిపేట, ఉమా మహేశ్వరి , సిద్దిపేట, స్వప్న, నిజామాబాద్,లిఖిత, సంగారెడ్డి

## నూతన షాపును ప్రారంభించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం ప్రాంతంలో బొల్లారం కు చెందిన హకీం భాయ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ వస్త్రాల, ఫుట్ వేర్ షాపు ను కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని తద్వారా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం షాపు నిర్వాహకులు ఆనంద్ కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు.



## విలేకరిపై అసహనం వ్యక్తం చేసిన ఈ ఓ బాలాజీ

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భక్తులకు కొంగుబంగారమైన కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో జరిగిన టికెట్ ల కుంభకోణం వివరాల కోసం ఆదివారం రోజున ఈ ఓ బాలాజీని చరవాణి లో 850 టికెట్ ఎవరికీ ఇచ్చారని వివరణ కోరగా విలేకరులకే ఇచ్చామని చెప్పారు. ఏ విలేకరికి ఇచ్చారని ప్రశ్నించగా ఆగ్రహంతో అసహనం వ్యక్తం చేస్తూ నేను బాత్రూం కి పోయి వచ్చే సరికి ఏం జరిగిందో తెలియదంటూ పొంతన లేని సమాధానం చెప్పి దాటేశారు.పాస్ లు ఎవరికీ ఇస్తున్నారో రికార్డ్ చేయకుండా ఎలా జారీ చేశారని అడిగితే ఇప్పటి వరకు రికార్డ్ చేయకుండానే ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇప్పటి నుండి రికార్డ్ చేస్తూ ఇస్తున్నామని తెలిపారు. ఏ ఈ ఓ కు మెమో ఇచ్చానని అన్నారు. ఏ ఈ ఓ వివరణ ఇచ్చిన వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు అంద చేస్తానని అన్నారు.




## స్వయం ఉపాధితో యువత అభివృద్ధి చెందాలి

### నూతన టైలర్ షాపును ప్రారంభించిన కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్: యువత ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు.ఆదివారం బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని కె బి ఆర్ కాలనీ లో రవి నూతనంగా ఏర్పాటు చేసిన టైలర్ షాపు ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని తద్వారా వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప యాదవ్, విజయ్ రెడ్డి, కాంతారావు, టీచర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిర్యానీ పాయింట్ ప్రారంభించిన మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో బుర్రిటోస్ – బిర్యానీస్ రెస్టారెంట్ ను నిర్వాహకులు మౌనికతో కలిసి ప్రారంభించిన బీఆరెస్ నాయకులు మాజీసీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి. రెస్టారెంట్ నిర్వాహకులు మౌనిక మాట్లాడుతూ తమ వద్ద ఆర్గానిక్ తో తయారు చేసిన మెక్సికన్ ఫుడ్ తో పాటు అన్ని రకాల ఇండియన్ ఫుడ్ తెలంగాణ ఫుడ్ లభిస్తుందన్నారు. ప్రారంభోత్సవంలో లక్ష్మి ఋషి మీనాగౌడ్ తదితరులు పాల్గొన్నారు...



## నూతన హార్వెస్టర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ ఖానాపూర్ తాండకు చెందిన బిలే నాయక్ హార్వెస్టర్ ను ఇంద్రానగర్ దుర్గ భవాని మాత ఆలయం దగ్గర పూజలు చేసి నూతన హార్వెస్టర్ మిషన్ ను ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట జడ్పిటిసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ సంస్కృతి ప్రపంచానికి దిక్సూచి

### గురువుల పరంపరతో దేశ వికాసం. పతంజలి యోగ పీఠాధికారి స్వామి యజ్ఞదేవ్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భారతీయ గురుపరంపర , సంస్కృతి వల్ల దేశ ఖ్యాతి ప్రపంచంపై చెరగని ముద్ర వేస్తుందని పతంజలి యోగ పీఠాధికారి స్వామి యజ్ఞదేవ్ అన్నారు. సిద్దిపేట యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ , వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట బాలికల పాఠశాల గ్రౌండ్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారల పోటీ ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా , ధ్యానం , ప్రాణాయామం మొదలగు విద్యలు దేశాన్ని సుసంపన్నం చేశాయని తెలిపారు. గురువుల మార్గదర్శనంలో దేశం వికసిస్తుందని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు భారతీయ సంస్కృతి సమాధానం చెబుతుందని తెలిపారు. గురువులు చూపిన మార్గంలో పయనించి అద్భుతాలు సృష్టించాలని , అన్ని రంగాల్లో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని, అనారోగ్యాలను దూరం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారత రాజ్య సంఘటన మంత్రి నందనం కృపాకర్ మాట్లాడుతూ యోగ విద్య అద్భుతమైతే సూర్య నమస్కారాలు శ్రేష్టమైనవని తెలిపారు. ఉత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు , సిద్దిపేట జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కే. రంగాచారి , సిద్దిపేట స్పోర్ట్స్ అథారిటీ కన్వీనర్ పాల సాయిరాం, సుడా పూర్వ డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి , జాతీయ యోగా మెడలిస్ట్, శిక్షకులు తోట సతీష్ , సంధ్య యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామిరెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తోట అశోక్ , గౌరవాధ్యక్షులు కె. అంజయ్య , వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , ఉత్సవ కమిటీ కన్వీనర్లు చిప్ప ప్రభాకర్ , రాజ్ కుమార్, గంగపురం శ్రీనివాస్, డాక్టర్ అరవింద్ , సిరి చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ సాయి , జవాన్ గార్డింగ్ సర్వీస్ సతీష్ రెడ్డి, మల్లికార్జున్, పతంజలి యోగ సొసైటీ ప్రతినిధులు రంగాచారి పెద్ద వెంకటేష్ శివ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ రాంరెడ్డి పేట్ గ్రామంలో గ్రామ్ పంచాయతీ భవనం సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేద ప్రజల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని గృహలక్ష్మి గాని ఉచిత కరెంట్ రైతు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గాని రాజీవ్ ఆరోగ్యశ్రీ లో పది లక్షల వరకు బీమా వర్తిస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ సర్పంచ్ తనయుడు భూమేష్ మండలా నాయకులు మాజీ ఎంపీపీ మల్లేశం రాధాకిషన్ ఎర్ర రవి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ ప్రవీణ్ గౌడ్ శ్రీను నాయక్ సుదర్శన్ బాబ్య నాయక్ పగ్గ సాయిలు బలరాం సుధాకర్ శివకుమార్ బేతయ్య జనార్దన్ సంగయ్య ఎలయ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వడ్డెర కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చేల రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్, పట్టణ అధ్యక్షులు తిరుపతి మీడియాతో మాట్లాడారు. చదువుకునే వడ్డెర విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు. వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనీ కోరారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈ ఎండి లేకుండా పనులు కేటాయించి బండ క్వారీలపై వడ్డెర్లకు పూర్తి హక్కు కల్పించాలన్నారు. వడ్డెర జనాభా ప్రాతిపాదికన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని...... వివిధ పక్షంలో సంఘం అధ్వర్యంలో ఆందోళన చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొడదల కృష్ణ, కార్య నిర్వహణ అధ్యక్షుడు కుంచం రవి, ఉపాధ్యక్షులు దేశెట్టి బిక్షపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బోదాస్ యాదగిరి, జిల్లా నాయకులు మల్లేశం, రవీందర్, స్వామి, మల్లేశం ,నాగరాజు ,ప్రశాంత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి

## రాష్ట్ర కార్యదర్శి సింహాచలం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : న్యాయపరమైన చిక్కులను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా విస్తృత కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా విస్తృత కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సంజీవని పారా మెడికల్ కాలేజీలో జిల్లా అధ్యక్షులు షేక్ వలీ హమ్మద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి సింహాచలం హాజరై సమావేశంలో ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కోర్టు ఆటంకాలను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చొరువుతో రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో ఈనెల 13కు వాయిదా వేసిన విషయం మనందరికీ తెలిసినది. మరింత పట్టుదలతో విద్యా వ్యవస్థను కాపాడుకునే విషయంలో బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు స్వల్పంగా పెంచడం అభినందనీయమని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సింహాచలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సిపిఎస్)రద్దు చేస్తాను ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రతను కల్పించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఐదవ తేదీ లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు .గురుకుల ఉపాధ్యాయుల, కస్తూరిబా బాలికల విద్యాలయంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో విద్యా రంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది. జీ. ఓ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరిని స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని,ఆగిపోయిన స్పౌస్ బదిలీలను పూర్తి చేయాలని తీర్మానం చేయడం జరిగింది.పండిట్,పి ఇ టి ల అప్గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి పండిట్,పి ఇ టి లకు ప్రమోషన్లు ఇవ్వాలని అన్నారు.పెండింగ్ లో ఉన్న మూడు డి. ఏ లను వెంటనే విడుదల చేయాలని ఈ సమావేశం తీర్మానం చేసింది. ఉన్నత పాఠశాలలో జూనియర్,రికార్డ్ అసిస్టెంట్స్ ని నియమించాలని,పాఠశాలల అరిశుభ్రతకై పారిశుధ్య కార్మికులను నియమించాలని అన్నారు.కే జీ బి వి ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేసి,,ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,మధ్యాహన భోజన అథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని.ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,కార్పోరేట్,ప్రవేటీకరణకు ఊతమిచ్చి అంతరాలను పెంచే విధంగా రూపొందించిన జాతీయ విద్యావిధానం 2020 ని రద్దు చేయాలని తదితర సమస్యల పరిష్కారనికై టీ ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా విస్తృత సమావేశంలో తీర్మానాలు చేయడం జరిగింది.పై సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సమావేశంలా పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షలు షేక్ వలీ హమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె . ప్రభావతి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా యాదగిరి , జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ , జిల్లా కార్యదర్శులు జి. వెంకట కిరణ్ , కె.కనకరాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టీ. శివలింగం, సోషల్ మీడియా కన్వీనర్ జి. ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా లోని అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా కలపను తరలిస్తున్న రెండు డీసీఎంలను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : డీసీఎం లలో అక్రమంగా కలపలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది కలిసి శనివారం రాత్రి పట్టుకొని సిద్దిపేట రూరల్ పోలీసులకు అప్పగించారు.డీసీఎం నెంబర్ టి ఎస్ 12యూ డి-1969 టి ఎస్ 12యూ సి-6155 నంబర్లు.గల. డీసీఎం లను నడుపుతున్న డ్రైవర్లు మంగళారపు కనకయ్య తండ్రి హమ్మయ్య, వయస్సు 40 (40) అంజనేయులు తండ్రి రాజమల్లు (26 ) ఇరువురి గ్రామం బండ్ల చర్లపల్లి, మండలం సిద్దిపేట రూరల్ మండలానికి చెందిన వారని తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు లక్ష్యం భావితరాలు బాగుపడాలనే అడవుల పచ్చదనం పెంచే చెట్లను ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా నరికి కలపను అమ్ముకునే వారిపై, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న స్థానిక ప్రజలు

## మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 9'వ తేదీ నుంచి 12'వ తేదీ వరకు స్వామివారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. మైలపోలు కార్యక్రమం,11'న మల్లికార్జున స్వామి కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది ఆలయ కమిటీ వాళ్ళు అగ్నిగుండం ఏర్పాటు చేశారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ మొక్కులను నెరవేర్చుకున్నారు, అన్నదానం,12'న నాగవెల్లి కార్యక్రమాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు.ఆలయ పోషకులు ఉసికేబావి నారాయణ రెడ్డి ,వి.చంద్రారెడ్డి , యాదిరెడ్డి, విష్ణు రెడ్డి, వేణుపాల్ రెడ్డి'ల అధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే స్వామి వారి జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో మంత్రి దామోదర రాజనర్సింహ సుడిగాలి పర్యటన



మునిపల్లి : అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం నాడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మునిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను, బాలికల హాస్టల్ ను సందర్శించి పరిశీలించారు. మోడల్ స్కూల్ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. మోడల్ స్కూల్లో అందుతున్న సౌకర్యాలను మంత్రి ఆరా తీశారు. మోడల్ స్కూల్ లో తరగతి గదులను, బాలికల హాస్టల్ లో గదులను, కిచెన్, వసతి సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. అనంతరం రూ. 64.50 లక్షలతో మోడల్ స్కూల్ భవన మరమ్మత్తులు, రూ.60 లక్షల తో చేపట్టనున్న బాలికల హాస్టల్ భవన మిగులు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య, ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ముఖ్యంగా బాలికల చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, పిల్లల చదువు , ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలన్నారు. మునిపల్లి మోడల్ స్కూల్ ను గతంలో తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించడం జరిగిందన్నారు. మోడల్ స్కూల్ ను మరింత అభివృద్ధి చేయడానికి, బాలికల హాస్టల్ లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు 85 లక్షల రూపాయల అదనపు నిధులను ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. సంబంధిత అంచనా ప్రతిపాదనలను పంపి వెంటనే మంజూరు తీసుకొని, పనులు ప్రారంభించాలని టీ ఎస్ ఇ డబ్ల్యు ఐ డి సి ఈ ఈ కి ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తిచేసి, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. అనంతరం మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికసందర్శించారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో పాత భవనాన్ని పూర్తిగా తొలగించి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి కావలసిన అంచనా ప్రతిపాదనలు ఇవ్వాలని, రూ.4.50 కోట్లు నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. అనంతరం మునిపల్లి మండలం బుదేరా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల నుండి మెయిన్ రోడ్డు వరకు, ఎన్ హెచ్ - 65 నుండి ఆర్ అండ్ బి గెస్ట్ వరకు రూ.60 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెసిడెన్షియల్ కళాశాలకు కేటాయించిన స్థలాన్ని పూర్తి సర్వే చేయించి, బౌండరీలు ఫిక్స్ చేయాలని, రిపేర్లు అదనపు గదుల నిర్మాణం, కాంపౌండ్ వాల్ , గేటుకు ఏర్పాటుకు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. కంకోల్ గ్రామంలో రూ.2.50 కోట్ల నిధులతో కొత్తగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిహెచ్సి ఏర్పాటుతో ఈ ప్రాంత 16 గ్రామాల ప్రజలకు సేవలందు. తాయన్నారు. వచ్చే దసరాలోగా పీహెచ్ నిర్మాణ పనులు పూర్తి చేసి, డాక్టర్లు నర్సులు, స్టాఫ్ ను ఏర్పాటు చేసుకుందామన్నారు. ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలుకు కట్టుబడి ఉందన్నారు. పెద్ద చెల్మెడ లో రూ.4.35 కోట్లతో నిర్మించనున్న జడ్పీహెచ్ఎస్ కొత్త భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పిల్లలకు ప్రమానికమైన విద్యానందించాలని, అందుకు పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల కల్పన అభివృద్ధి చేయాలన్నా సంకల్పంతో ఆయా పనులు చేపడ్తున్నట్లు తెలిపారు. నూతన పాఠశాల భవనంలో అంగన్ వాడీ భవనాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాటిపల్లి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో రూ.37 లక్షలతో చేపట్టనున్న బాత్రుమ్స్, పైప్ లైన్,సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో జెడ్పి సీఈవో సిహెచ్ ఎల్లయ్య, డిఇఓ వెంకటేశ్వర్లు, టి ఎస్ ఇ డబ్ల్యు ఐ డి సి ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ గాయత్రి దేవి, స్థానిక ఎమ్మార్వో తెన్ మొలి, ఎంపీడీవో హరి నందన్ రావు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక కుంకుమార్చనలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదురు కుంకుమర్చలను నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మన్ గుప్తా మాట్లాడుతూ ఆహింసా మార్గమే మానవాళికి శ్రేయస్కరమని, ప్రాణం కన్నా మానమే మిన్న అని ఆత్మార్పణ చేసి చరిత్రలో తొలిత్యాగకిలిగా ఆర్యవైశ్యుల ఇలవేలు వాసవి కన్యకా పరమేశ్వరీ అని అన్నారు. హిందువులకు కాకీ, మహమ్మదీయులకు మక్కా, క్రైస్తవులకు చెడుచాల పిక్కులకు స్వర్ణదేవాలయం ఎంత పవిత్రంగా భావిస్తారో అదే రీతిలో ఆర్యవైశ్యులు శ్రీవాసవిమాతను అస్తస్థలమైన పెనుగొండ వాసవిమాతను అంత పవిత్రంగా భావిస్తూ దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి, మండల దుహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, తదితరులున్నారు.

# మైనార్టీలకు మొండిచెయ్యి

# చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బడ్జెట్ లో రూ. 4వేల కోట్లు కేటాయిస్తామని, రూ. 2,200 కోట్లు కేటాయించారు.
- అల్లా దయతో ఉమ్రా యాత్ర ముంగించుకొని సంతోషంగా రావాలి.
- హైదరబాద్ తర్వాత సిద్దిపేటలో హజ్ హౌజ్ నిర్మాణం

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎన్నికల్లో మైనారిటీలకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్ లోనే మొండిచెయ్యి చూపిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని హజ్ హౌస్ లో ఉమ్రా యాత్రకు వెళుతున్న పదిమంది ముస్లిం యువకులను మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ అల్లాహ్ దయతో ఉమ్రా యాత్రను సంతోషంగా ముగించుకొని రావాలని సూచించారు. పేద ప్రజలు ఉమ్రా యాత్రకు వెళ్లేందుకు ప్రతి ఏటా నా స్వంత ఖర్చులతో పదిమందిని ఎంపిక చేసి పంపిస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ తర్వాత సిద్దిపేటలోనే హజ్ హౌజ్ ను అన్నీ హంగులతో నిర్మించుకున్నట్లు తెలిపారు. మంచి పనులు చేస్తే అల్లాహ్ దీవేనలుంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం బడ్జెట్ లో రూ. 4వేల కోట్లు ప్రవేశపెడతామని చెప్పి రూ. 2,200 కోట్లు ప్రవేశపెట్టి మోసం చేసిందని తెలిపారు. మీ దీవెనలు ఎల్లప్పుడు అందించారని, ఎల్లప్పుడు మీకు అన్నీ వేళలో అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మోయిజ్, జావేద్, అహ్మద్, ఫక్రుద్దిన్, తాహెర్, గౌస్ మోహియొద్దిన్, ఫరీదొద్దిన్, అబ్దుల్ నమి, ముక్తి సలాం, అలామ్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలను అభినందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో విజేతలను మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విజేతలకు చెక్కులను , మెడల్స్ , జ్ఞాపకలను అందజేశారు. సూర్య నమస్కారాల పోటీల్లో రికార్డ్ బ్రేక్ చేసిన వారితో ముచ్చటించారు. పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన పిల్లలను ఆశీర్వదించారు. జాతీయస్థాయిలో అద్భుతంగా రాణించాలని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు తోట సతీష్ , సంధ్య , కే .అంజయ్య , తోట అశోక్ , నిమ్మ శ్రీనివాస్ రెడ్డి చిప్ప ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే స్పందించవద్దని ఎవరికి ఓటిపి నెంబర్ చెప్పవద్దని బ్యాంక్ అధికారులు ఎవ్వరు కూడా వివరాలు అడగరని వాట్సాప్ మరియు మెసేజ్ లు వస్తే స్పందించవద్దని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సూచించారు. ఆదివారం రోజున ఎన్సాన్ పల్లి గ్రామంలో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు , యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బ్లూ కలర్ లింకులు ఓపెన్ చేయవద్దని, మన యొక్క అవసరాల నిమిత్తమే సెల్ఫోన్ వినియోగించుకోవాలని అన్నారు. టెక్నాలజీని మంచికి వినియోగించుకోవాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చెప్పారు. గ్రామంలో గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరన్నా కలిగివున్న, విక్రయిస్తున్న సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో పేకాట, జూదం, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గ్రామంలో ఎవరైనా నిర్వహించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముజీబ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నైతికతకు పెద్దపీట వేయాలి

## ● మార్పును ఆహ్వానించండి.. అదే విజయాన్ని తెచ్చిపెడుతుంది ● సివిల్స్ అభ్యర్థులకు రిటైర్డ్ ఐఏఎస్ అనిల్ స్వరూప్ సూచన ● కృష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో ఫెస్ట్





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ లాంటి వివిధ అఖిలభారత సర్వీసులలో ఉండే అధికారులు నైతికతకు బద్ధులై ఉండాలని, ప్రజా ప్రయోజనాలే పరమావధిగా వారు పనిచేసి దేశానికి అత్యున్నత సేవలు అందించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ స్వరూప్ సూచించారు. కృూఎష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో రెండురోజుల కాలేజి ఫెస్టుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దైనందిన ఉద్యోగ జీవితంలో ఉన్నతాధికారులకు అనేక సందిగ్ధతలు ఎదురవుతాయని, అలాంటి సందర్భాల్లో ప్రజలకు ఏది అత్యున్నత ప్రయోజనం కలిగిస్తుందో ఆ నిర్ణయాన్ని మాత్రమేతీసుకోవాలని ఆయన సూచించారు. ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు రాజకీయపరమైన ఒత్తిళ్లు కూడా చాలా ఎదురవుతుంటాయని, వాటిని సమర్థంగా ఎదుర్కోవడంలోనే అధికారుల చాకచక్యం అంతా నిరూపితం అవుతందని అనిల్ స్వరూప్ అన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా పనిచేసినప్పుడు తనకు ఎదురైన వివిధ అనుభవాలను ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారాల్సిన విషయం మీకు నచ్చడం మొదలైతే, మీరు మారడానికి ప్రయత్నిస్తారు. మార్పును ఆహ్వానించండి. అదే మీకు విజయాలను తెచ్చిపెడుతుంది. నేను ఉదయం ఆలస్యంగా లేచేవాడిని. న్యాయవాద విద్యలో కొన్ని అర్థమయ్యేవి కావు. నా మిత్రుడు కొంత తెల్లవారుజామునే లేవాలని చెప్పాడు. అప్పుడు క్రికెట్ కామెంట్రీ అంటే నాకు ఇష్టం. అది తెల్లవారుజామునే వచ్చేది. అది వినడానికి నేను తెల్లవారుజామునే లేచేవాడిని. 25 రోజుల పాటు నేను ఉదయం 5.30కి లేవడం మొదలుపెట్టాను. ఇప్పుడు కూడా ఉదయం 6 గంటలకే లేస్తున్నాను. అబ్బాయిలు ఉదయమే లేవాలంటే, మిమ్మల్ని 5 గంటలకే లేపే స్నేహితురాలిని ఒకరిని సిద్ధం చేసుకోండి. అమ్మాయిలైతే స్నేహితులను గుర్తించండి. ఇలా మీ అలవాట్లను మార్చుకునే మెథడాలజీ చూసుకోవాలి. సాయంత్రం ఏం చేస్తారు? పర్సనాలిటీ డెవలప్ చేసుకోవడానికి ఏం చేస్తారు? మంచి పుస్తకాలు చదవండి. వాటితో మీ వ్యక్తిత్వం బాగా మెరుగుపడుతుంది అని చెప్పారు. అకాడమీ వ్యవస్థాపక ఛైర్మన్ కృూఎష్ణ ప్రదీప్ మాట్లాడుతూ, 2003లో స్థాపించిన తమ అకాడమీ ఇప్పుడు క్రమంగా న్యూఢిల్లీ, అశోక్నగర్, ఆర్టీసీ క్రాస్రోడ్స్, శంషాబాద్ లాంటి వివిధ శాఖలకు విస్తరించిందని, ఈ 21 ఏళ్ల ప్రస్థానంలో ఇప్పటివరకు సుమారు లక్ష మందికి పైగా విద్యార్థులకు యూపీఎస్సీతో పాటు గ్రూప్-1, గ్రూప్-2 లాంటి వివిధ పోటీ పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించామని చెప్పారు. ఇది తమకెంతో గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. చీఫ్ మెంటార్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, సివిల్స్ సాధించాలనుకునే విద్యార్థులు ముందుగా ఒత్తిడిని పూర్తిగా దూరం చేసుకోవాలని సూచించారు. పిల్లలు ఎంత తెలివైనవారైనా, ఎంత సేపు కష్టపడి చదివినా, చివరి నిమిషంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడం చాలా ముఖ్యమన్నారు. కేవలం సివిల్స్ ఒక్కటే కాకుండా ఇంకా క్లాట్, క్యూట్, ఎన్డీఏ, నిఫ్ట్, హోటల్ మేనేజ్మెంట్ లాంటి విభిన్న కెరీర్లు ఉంటాయని, వీటిలో తమకు నచ్చినది ఏంటో ఎంచుకుని దానిపై పూర్తిస్థాయిలో దృూఎష్టి కేంద్రీకరిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.

# రావు బాల సరస్వతికి ఘంటసాల పురస్కారం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమా శోభనాల స్టూడియోస్ బ్యానర్లో తీసిన లక్ష్మమ్మ, కీలు గుర్రం సినిమాలకు ఘంటసాలను సంగీత దర్శకుడిగా తొలి పరిచయం చేయడం అదృష్టం అని ప్రముఖ సినీ నిర్మాత ఎన్. ఆర్. అనురాద దేవి అన్నారు. ఆదివారం ఘంటసాల స్వర్ణోత్సవ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘంటసాల సంస్మరణలో భాగంగా ఆయన సమకాలీన, తొలి తెలుగు సినీ నేపథ్యగాయని రావు బాల సరస్వతి దేవిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేశారు. 95 సంవత్సరాల వయస్సు రీత్యా మణికొండలోని ఆమె నివాసంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనూరాధ దేవి మాట్లాడుతూ అమ్మ, రావు బాల సరస్వతి ఎంతో అన్యోన్య మైన స్నేహితులు అన్నారు. ఇద్దరు గాయకులే కాబట్టి ఎప్పుడు కలిసినా సంగీత చర్చలే జరిగేవని ఇద్దరూ పోటా పోటీగా పాడుతూ అందరిని అలరించే వారన్నారు. గాయకుడుగా రాణిస్తున్న ఘంటసాల లో గొప్ప సంగీత దర్శకుడుగా గుర్తించి సహకారం అందించామన్నారు. వరుసగా మా రెండు చిత్రాలకు ఆయనే బాణీలు సమకూర్చారు అన్నారు. ఆ తర్వాత ఆయన ఎన్నో గొప్ప చిత్రాలకు సంగీత దర్శకుడుగా పని చేసి గొప్ప ఖ్యాతిని ఆర్జించారన్నారు. ఘంటసాల స్వర్ణమయం అంటూ ప్రస్తుతించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ ఒక గొప్ప గాయనిని, విధూషిమణిని సత్కరించే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ సందర్భంగా ఘంటసాల గాన విశిష్టతను లాలిత్య, మధురిమలను, గమకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. సినీ చరిత్ర కారిణి లక్ష్మిప్రియ మాట్లాడుతూ ఘంటసాల దన్యజీవి అంటూ ముఖ్యంగా భక్తి గీతాల ఆలాపనల్లో ఆయన పూర్తిగా లీనమై ప్రతి భావాన్ని హృద్యమంగ పలికించే వారన్నారు. మహా గాయకుడి స్వర్ణోత్సవ వర్ధంతి రోజున మరో సీనియర్ గాయనిని సత్కరించడం శోభాయమానంగా, ఔచిత్యంగా ఉందన్నారు. 95 ఏళ్ల వయస్సులోను బాలసరస్వతి దేవి తన పాటలను సభికుల కోరికపై పాడి అలరించారు. ఆకృతి సుధాక ర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్రావు, ఎన్.ఎస్.వి సూర్యారావు, సూర్య, బుచ్చిబాబుతో పాటు సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలకు సిద్ధం



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకటపల్లి నియోజకవర్గం శ్రీ వివేకానంద నగర్ కాలనిలోని శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు పులిగోల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన కమిటీ హాల్లో గత ఆరు సంవత్సరాలుగా ఎలక్షన్స్ నిర్వహించకుండా ఒకే అభ్యర్థి యునానమస్ గా ఉండడంతో ప్రజల్లో వ్యతిరేకత, సహనం కోల్పోయి కాలనీలో ఎలక్షన్ జరగాలని కోరడంతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. అలాగే ప్రజల అభిప్రాయం తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎన్నికల్లో పోటీ చేసే వారి పేర్లను నమోదు చేసుకోమనడం జరిగింది. ఈ ప్రతిపాదన కొరకు నలుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో మాజీ అధ్యక్షులు పులిగోల శ్రీనివాస్ యాదవ్, తుంగం శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి, అప్పారావు కోర్టులో ఉన్నటువంటి కేసుని ఉపసంహరణ చేయించి ఎన్నికల నిర్వహించేలా బాధ్యత చేపట్టారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ ..మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల వెంకటేశ్వరనగర్ షిరిడీ సాయిబాబా దేవాలయ 29వ వార్షికోత్సవ సందర్భంగా షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎస్ రెడ్డి లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు..మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బేతి పాండు, సెక్రటరీ వసంతరావు, వీరభద్రరావు, శ్రీపతి, పివిజి.రాజారావు, నాదం చారి, తన్నీరు మాలద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేష్ గౌడ్, భరత్ సింగ్, సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులుగా కుట్ల నర్సింహ్మా యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

## జనరల్ సెక్రటరీగా నాగిళ్ల వెంకటేష్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కుట్ల నర్సింహ్మాయాదవ్ రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలోనిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కాలనీ వాసులు నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుట్ల నర్సింహ్మా యాదవ్, జనరల్ సెక్రటరీగా నాగిళ్ల వెంకటేష్, ట్రెజరర్గా ఇ. శ్రీనివాస్రెడ్డి, ఛీఫ్ అడ్వైజర్గా పి. అంజయ్య, సి. సత్యం, ఎస్ఎల్వీఎన్ ప్రసాద్, టి. భాస్కర్రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి. ఉపేందర్రెడ్డి, వి. యాదగిరిరావు, జాయింట్ సెక్రటరీగా పి. అంజయ్యయాదవ్, కె. అశిష్రెడ్డి, పి. ప్రదీప్గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బబ్లుపవర్, పి. రాజు పవర్, ఇ.సి మెంబర్స్గా ఎన్. నరేందర్, ఎ.కైలాస్, కె. లక్ష్మినారాయణ, వి. కృష్ణారెడ్డి, టి. కిషోర్, ఎ. శశిధర్రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కుట్ల నర్సింహ్మాయాదవ్, నాగిళ్ల వెంకటేష్ లు మాట్లాడుతూ నూతన కమిటిపై నమ్మకంతో తమను గెలిపించినందుకు కాలనీ వాసులకు నిత్యం అందుబాటులో ఉంటు కాలనీ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీకి కావాల్సిన మౌలిక సదుపాయల కల్పన కోసం ముందుకు సాగుతామని పేర్కొన్నారు.



లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మామిడాల మల్లేష్ సౌజన్యంతో నిరుపేద విద్యార్థులకు 1000 పరీక్ష ప్యాడ్లను ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాగబోయిన పాపారావు, అరె విజయ్ పాల్గొన్నారు... **మేజర్ న్యూస్ కాప్రా**

# రసిక జన సమూహాన్ని రంజింప చేసిన ఎమ్మెస్ సుబ్బలక్ష్మి నాటకం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో కళా విపంచి సాంస్కృతిక సంస్థ వారి ఆధ్వర్యంలో ఎంతో సంగీతాభిమానుల సమక్షంలో ఫిబ్రవరి 10 వ తేదీన శనివారం సాయంత్రం 6.30 గంటలకు ఎన్జీఓస్‌కాలనీ లోని శ్రీ చంద్ర కళా వేదికపై ఎమ్మెస్ సుబ్బలక్ష్మి నాటక ప్రథమ ప్రదర్శన జరిగింది. ఎంతో శోధించి, పరిశోధించి ఎన్నో ప్రయాసను కూర్చి బాస్కరుని సత్య జగదీష్, సుస్వరాల లక్ష్మి, సంగీత సామ్రాజ్ఞి, భారత రత్న ఎమ్మెస్ సుబ్బలక్ష్మి పై నాటకం రచించి దర్శకత్వం చేయడం ఒక ఎత్తైతే, శ్రీ సాయి సంతోషి నాట్యమండలి స్టేషన్ ఘన్‌పూర్ సురభి కళాకారులు ఆయా పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి నటించ డం మరో ఎత్తు. సుబ్బలక్ష్మిజీవితంలోని ముఖ్య ఘట్టాలను సమయోచితంగా, సందర్భాను సారం గా క్రోడీకరించి అద్భుతమైన రచనాపఠిమతో అత్యద్భుతమైన దర్శకత్వ ప్రతిభతో భాస్కరుని సత్య జగదీష్ నాటకాన్ని రక్తి కట్టించి, అందరి అభిమానాన్ని చూడగొన్నారు. కేవలం వారం రోజులు రహార్సల్ చేసి నేర్చుకున్న నాటకాన్ని సురభి కళాకారులు ప్రదర్శించిన తీరు ఎంతైనా శ్లాఘనీ యం. ప్రతి సన్నివేశాన్ని ఆస్వాదించిన ప్రేక్షకులు తమ కరతాళ ధ్వనులతో అభినందనలు తెలియ జేశారు. ఆఖరి దృశ్యం చూసి కంటి తడిబెట్టారు. నాటకానంతరం జరిగిన సభా కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య అద్యక్షులు పంపన వెంకటేశ్వ ర్‌రావు, కళా మాస పత్రిక సంపాదకులు డాక్టర్ మహమ్మద్ రఫీ, కళా విపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు, కో ఆర్డినేటర్ సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ మంగపతిరావు, ఇతర ప్రముఖులు పాల్గొని రచయిత – దర్శకుడు, కళాకారులను నిర్వాహకులు అభినందించారు. కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కళాకారులకు 10 వేల రూపాయల విరాళం అందజేసి తన సేవా తత్పరతను చాటుకున్నారు. కార్యక్రమానికి సహకరించిన దాత లకు నిర్వాహకులు చిరు సత్కారం గావించారు.

## సామాజిక సేవకులు డా. వీర బోగ వసంత రాయలుకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు

### అవార్డు అందజేసిన హై కోర్టు జడ్జి ఇ.వి వేణుగోపాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుత తన వంతు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యులు డా. వీర బోగ వసంత రాయలు ప్రజాప్రతికి విశ్వగరు వరల్డ్స్ రికార్డ్స్ అవార్డు దక్కింది. వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుల సేవలను గుర్తించి ఆరాధన టీవి న్యూస్ ప్రజెంటర్స్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో సామాజిక సేవకులు, ప్రముఖ వైద్యులు డా. వీర బోగ వసంత రాయలుకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హై కోర్టు జడ్జి ఇ.వి. వేణుగోపాల్ చేతుల మీదుగా డా. వసంత రాయలు ప్రజాప్రతికి అవార్డు అందజేశారు. సమాజ హతం కోరుతు వసంత రాయలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో హర్షణీయమని భవిష్యత్తులో తన సేవలను మరింత విస్తృతం చేయాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సూచించారు. వైద్యునిగా, సామాజిక సేవకునిగా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తనను విశ్వగురు వరల్డ్ రికార్డ్సు అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని, పెద్దల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ముందుకు సాగుతానని, నిరంతరం ఎల్బీనగర్ ప్రజల హితం కోసం పని చేస్తానని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేసిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారికి వసంత రాయలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం : కె.పి.విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో, శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, వారి యొక్క ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, చుట్టుపక్కల కాలనీ, బస్తీ వాసులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్, చిల్డ్రన్స్ స్పెషలిస్టె డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ సోమ చంద్రశేఖర్, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సోమ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించినప్పుడే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రగతి నగర్ జేఎన్టియూ రోడ్ నెక్సా షోరూం ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవ వేడుకలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు ప్రసాద్ హాస్పిటల్స్ యాజమాన్య వైద్య బృ ఎందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ లో పేరుగాంచిన ప్రసాద్ హాస్పిటల్స్ మన ప్రగతి నగర్ రోడ్ లో నిర్మించడం చాలా సంతోషమని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు రవికాంత్, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాము, అజయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుభ్రత



బోరబండ, మేజర్ న్యూస్ : హైదరాబాద్ బోరబండ మోతి నగర్ లో ఉన్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరియు పార్క్ ను గత తొమ్మిది సంఎటత్సరాల రెండు నెలల రెండో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి శుభ్రం చేసి ఈ ఆదివారం పూలమాల కార్య్రకమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బొట్టు శివన్న, శేఖర్ అన్న లక్ష్మణ మూర్తి, రాజు, హనఘీమంతరావు, లక్ష్మణ్ గ్యైక్వాడ్, గోపాస్ దశరథ్ బోరబండ డివిజన్ జనరల్ సెక్రటరీ పాల్గున్నారు.

## వెంగళరావునగర్ రాజరాజేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే మాగంటి ప్రత్యేక పూజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ, నర్సింగ్‌రావు, వేణుగోపాల్, పవన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. .,




మేజర్ న్యూస్, కాప్రా.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని కృాఎష్ణనగర్ లో లయన్ ఆఫ్ జూడ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్, బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. విద్యార్థుల కరాటే ప్రదర్శన తిలకించిన వారు బాలికల ఆత్మరక్షణ కోసం వారు చేసిన ప్రదర్శనకు బాలికలను ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో క్రీడాకారులు అందరూ సక్సెస్ ఫుల్ గా నేర్చుకోని వాటిలో రాణించాలని అన్నారు. ఆరోగ్యం కోసం, వ్యక్తిగత రక్షణ, శరీర దృాఎఢత్వం కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి అన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఆఫ్ జూడ నిర్వాహకులు ప్రశాంత్ కుమార్ తో స్టూడెంట్స్ , కాలనీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, స్థానిక నాయకులు పల్లె శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, బ్రహ్మచారి, అంజయ్య గౌడ్, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వంలో ధూప దీప నైవేద్యం జీతాలు లేవు

-బీఆర్ఎస్ ప్రభుత్వంలో పుల్లూరు బండ అభివృద్ధి
- శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:కొత్త ప్రభుత్వంలో ధూప దీప నైవేద్యం జీతాలు లేవు అని,బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పుల్లూరు బండ అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పుల్లూరు బండ జాతరలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పుల్లూరు బండ దిన దినాభివృద్ధి జరిగిందని సుమారు మూడున్నర కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. బండ పైకి భక్తులు రావడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని భవిష్యత్తులో మరింత నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రెండు పంటలు పండిన ప్రాంతం నేడు బండచర్లపల్లి కి కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయని తెలిపారు.జిల్లాలో 459 ఆలయాల్లో ఉన్న పూజారులకు దుప దీప నైవేద్యం కింద 6 వేల నుండి 10 వేలకు పెంచినం నేడు అర్చకులకు జీతాలు లేవు దూప దీప నైవేద్యం కింద 12 వేలు ఇస్తాము అన్నారు, కానీ దాని ఊసు లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.దేశం లో ఆలయాలకు అర్చకులకు ప్రభుత్వం నుండి నిధులు ఇచ్చిన ఏకైక సీఎం నాటి కెసిఆర్ అని. నేడు ఆలయాల అభివృద్ధి లేదు. అర్చకులను పట్టించు కొనే పరిస్థితి లేదు.అసెంబ్లీ లో ఖచ్చితంగా దూప దీప నైవేద్యం కింద మీరు ఇస్తా అన్న 12వేలు ఇవ్వాలని మాట్లాడుతం అని తెలిపారు.6 నెలల వేతనాలు వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడాచైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి రామచంద్రావు, వంశ పారంపర్య అర్చకులు రాము ,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్ ,రంగాచారి, మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, గరిపల్లి రాములు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్య రోజున ఆల్వాల పెద్దవాగులో గల్లంతై మృతి చెందిన వ్యక్తి శావం లభ్యం



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/మిర్ దొడ్డి మండల పరిధిలోని అల్వాల్ మిర్ దొడ్డి గ్రామాలు మధ్యలో ప్రవహిస్తున్న వాగు ఒడ్డున గల శ్రీ సీత రాముల ఆలయం వద్ద ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున జాతర జరుగుతుంది. ఈ క్రమములో కుటుంబ సభ్యులతో కలిసి స్నానానికి వెళ్లి కుడ్లేరు పెద్ద వాగులో పడి గల్లంతై మృతి చెందిన సంఘటన ఇటీవల జరిగిన విషయము తెలిసిందే.సోమవారం ఉదయం శవమై తేలిన మద్దెల స్వామి మృతదేహం లభ్యమైంది.పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఏరియా ఆస్పత్రికి తరలించారు. గ్రామస్థులు ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తుకుటుంబాన్ని పోసిస్తు జీవనం సాగిస్తున్నారు. మృతుని భార్య ఇద్దరు పిల్లలు అనాదలయ్యారని వారి కుటుంబాన్ని ప్రభుత్వా పరంగా ఆదుకోవాలని కోరారు.

# మూడవ రోజు భక్తులతో కిటకిటలాడిన కూడవేల్లి...

## దక్షిణ కాశీగా పిలవబడే రామలింగేశ్వర స్వామి వారినిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన... దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లిలో ఉన్న కూడవెల్లిరామలింగేశ్వరాలయం భక్తజనసంద్రమైంది. మాఘ అమావాస్య సందర్భంగా శుక్రవారం వేకువజాము నుంచే త్రివేణి సంగమంలో (కూడవెల్లి వాగులో) భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం రామలింగేశ్వరుడిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లానే కాకుండా కామారెడ్డి, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి భక్తులు భారీసంఖ్యలో తరలివచ్చారు. దుబ్బాక , సిద్దిపేట, కామారెడ్డి ఆర్టీసీ డిపోల నుంచి కూడవెల్లి జాతరకు అధికారులు ప్రత్యేకంగా బస్సులు నడిపించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ధర్మ దర్శనంతోపాటు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ఆలయం వద్ద భక్తుల రద్దీ పెరిగింది.దీంతో పోలీసు, దేవాదాయశాఖ అధికారులు దైవ దర్శనానికి మరిన్ని వరుసలు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు, తాగునీటి వసతి కల్పించారు. ఆరోగ్యకేంద్రం, పోలీసు సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీసీ కెమెరాలతో పాటు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద మరో నాలుగు రోజులపాటు పెద్ద ఎత్తున జాతర కొనసాగనున్నది. రామలింగేశ్వరాలయం వద్ద దుబ్బాక సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో దుబ్బాక, భూంపల్లి ఎస్సైలు, పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో విశ్వనాథశర్మ, చైర్మన్ చంద్రం తెలిపారు.

కూడవెల్లి దక్షిణ కాశీగా పేరుగాంచిన రామలింగేశ్వరస్వామి వారిని దర్శించుకున్న దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి... శనివారం రోజునసాయంత్రం దుబ్బాక దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దక్షిణ కాశీగా పిలవబడే కుడవెల్లి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలునిర్వహించారు.ఆయనతో వివిధ మండలాల అద్యక్షులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రం సమీపంలోని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. మొత్తం 384 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 354 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 54 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఇందులో 170 బాలురు కాగా 124 మంది బాలికలు ఉన్నారన్నారు. పరీక్ష 92 శాతం విద్యార్థులు రాశారని తెలిపారు.

## పేటలోని శ్రీచెన్న బసవేశ్వరుడిని దర్శించికున్న

# బీజేపీజిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ చెన్న బసవేశ్వర మందిరం నందు వెండి ఆభరణాల అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అథిగా పాల్గొని స్వామి వారికి ప్రతేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సంగారెడ్డి జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ పులి మామిడి రాజు గారు మాట్లాడుతూ ఆలయకమిటి వారు మరియు భక్తులందరి సహాయ సహకారాలతో సుమారు 15 కిలోల వెండి ఆభరణాలను స్వామి వారికి చేయించడం జరిగిందని, బసవేశ్వరునికి వెండి తొడుగు, లింగమూర్తికి ముఖ తొడుగు మరియు స్వామి వారికి ఆభరణాలను చేహించారని తెలియ జేశారు. ఉదయం 8.00 గంటల నుండి పూరవీదుల గుండా ఆభరణాలను అంగరంగ వైభవంగా ఊరేగింపు చేసి, ఆలయ ప్రాంగణంలో మహిళా మూర్తులు అందరూ కలిసి భజన కార్యక్రమాలు నిర్వహించి, తదుపరి స్వామి వారికి ఆభరణాలను అలంకరించడం జరిగింది. తదుపరి భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు జీర్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి నాగన్న, సేవకులు పాండు రంగారెడ్డి, రాచన్న స్వామి, శాంతు కుమార్, వీరేశం, దారా రాజేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓడెల మాణికరావు, కొల్కూరి రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, నర్సింహాగౌడ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ రాజ్, లింగం, వీరేశం, ఆదిత్య మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై నాగుపాము కలకలం



గుమ్మడిదల మేజర్ న్యూస్:జాతీయ రహదారిపై నాగు పాము కలకలం సృష్టించింది. గుమ్మడిదల మండల కేంద్రంలోని మెదక్ జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం డివైడర్ సమీపంలో నాగుపాము కనిపించడంతో స్థానికులు, వాహనదారులు ఒక్కసారిగా కంగు తిన్నారు. పిల్లలు, పెద్దలు పాదచారులు రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా పాము ఎవరికి ఎలాంటి అపాయం కలిగించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.